మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## అల్గోల్ మైనార్టీ గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం

**జహీరాబాద్, జనవరి 21 ప్రభాతవార్త:** అల్గోల్ మైనార్టీ గురుకుల పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి 6,7,8 మరియు ఇంటర్మీడియట్‌లో మొదటి సంవత్సరంలో చదువుకునేందుకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాములు, జమీల్‌లు శనివారం తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం మైనార్టీ బాలురలు చదువుకునేందుకు హస్టల్‌లో అన్ని వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థులకు మంచి విద్య, భోజనం సంవత్సరానికి రెండు జతల బట్టలు, కాస్మోటిక్, ట్రైనింగ్ ఉపాధ్యాయులతో చక్కటి విద్యను అందజేస్తుందన్నారు. ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, మరియు ఐదవ తరగతి వారు ఏదైనా ఇంటర్‌నేట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈనెల 30వ తేది లోగా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. మిగతా వివరాలకు సెల్. 9160203558, 9573919113, 9948474270కు సంప్రదించాలని అన్నారు.

## పేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం : మంత్రి


చెక్కును అందజేస్తున్న దృశ్యం

**జహీరాబాద్, జనవరి 21 ప్రభాతవార్త:** నిరుపేదలకు తెరాస ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హరిష్‌రావు అన్నారు. దిగ్వాల్‌కి చెందిన పున్యమ్మ భర్త ఏసురత్నం ఇటీవల కాలంలో మరణించారు. కుటుంబ పరిస్థితి బాగా లేనందున ఎమ్మెల్యే మాణిక్‌రావు దృష్టికి వారు తీసుకెళ్లగా ఆయన అధికారులతో మాట్లాడారు. లబ్ధిదారులకు రైతు బీమ కూడా వర్తించదని అధికారులు సమాధానం ఇవ్వడంతో వెంటనే మంత్రి హరిష్‌రావు దృష్టికి తీసుకెళ్లగా మంత్రి హరిష్‌రావు కలెక్టరుతో మాట్లాడి డీఎంఎఫ్‌టీ ఫండ్ నుంచి లబ్ధిదారులకు రూ.5 లక్షలను మంజూరు చేయించారు. రూ.5 లక్షల చెక్కును మంత్రి హరిష్‌రావు, ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. డీసీఎంఎస్ ఛైర్మన్ శివకుమార్, అధికారులు శ్రీనివాస్‌రావు, డీఆర్‌డీఓ సంగారెడ్డి, నర్సింహరావు, జిల్లా వ్యవసాయధికారి నవీన్ ఉన్నారు.


ఫోటో6: ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## మంజీరా నదిలో పుణ్య స్నానాలు ఆచరిస్తే భగవంతుని అనుగ్రహం

**మాధవానంద సరస్వతి స్వామి**

**కొల్చారం, జనవరి21 ప్రభాతవార్త:**
మాఘ అమావాస్యను పురస్కరించుకొని మంజీరా నదిలో పుణ్య స్నానాలు ఆచరిస్తే భగవంతుని అనుగ్రహం లభిస్తుందని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. మాఘ అమావాస్య సందర్భంగా రంగంపేటలోని శ్రీ మదనానంద ఆశ్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కొల్చారం మండలం రంగంపేట నరగామ శివారులోని శ్రీశ్రీ మదనానంద స్వామి ఆశ్రమంలో మాఘ అమావాస్యను పరస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శివలింగానికి మంజీరా నీటితో ప్రత్యేక అభిషేకం చేసి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆశ్రమ ప్రాంగణం దత్తాయ నమ: న్మామస్మరణలతో మారుమ్రోగిపోయింది. ఈ సందర్భంగా శ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ మాఘ అమావాస్య సందర్భంగా మంజీరా నదిలో పుణ్య స్నానాలు అచరిస్తే పాపాలు తొలగిపోతాయని, మహావిష్ణువు అనుగ్రహం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి శిష్య బృందం, పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## పూజలందుకున్న కేతకి సంగమేశ్వరుడు

**-దైవదర్శనానికి బారిగా తరలివచ్చిన భక్తులు**


భక్తులకు తీర్థం అందిస్తూ ఆశీర్వదిస్తున్న అర్చకుడి దృశ్యం

**ఝరాసంగం, జనవరి 21, ప్రభాతవార్త:** మాఘ అమావాస్య పర్వదినాన్ని పురష్కరించుకుని సంగారెడ్డి జిల్లాతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. ఆలయం వెనుకాల గల అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి దైవదర్శనం చేసుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు దైవ దర్శనానికి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఇఓ శశిధర్, ఆలయ కమిటి చైర్మన్ నీలవెంకటేశంలు తగు చర్యలు తీసుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులతో ఆలయ అర్చకులు బసయ్యస్వామి, దిలీప్‌కుమార్ జ్యోషి, శివప్రసాద్ స్వామిలు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఝరాసంగం పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

## జంతు సంక్షేమ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్**


పశుసంవర్ధఖ శాఖ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్, పక్కన జెసి, తదితరులు

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 21, ప్రభాతవార్త:**
జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పాటుడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ పేర్కొన్నారు. శనివారం నాడు కలెక్టరేట్ ఆడిటోరియంలో జంతు సంక్షేమంపై పశుసంవర్ధక శాఖ ముద్రించిన కరపత్రాన్ని అదనపు కలెక్టర్ రాజర్షి షా తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జంతువుల పట్ల కరుణ చూపాలన్నారు. జంతు సంక్షేమం కోసం ప్రభుత్వం జంతు సింహ నివారణ చట్టం తీసుకొచ్చిందని, ఆ చట్టాన్ని ప్రతి ఒక్కరు విధిగా పాటించాలన్నారు. మానవుల అవసరాలకు అనుగుణంగా అడవులు నరకడం, కొండలు, నదులు, సరస్సులు ఆక్రమించుకోవడం వల్ల జంతుజాలం అంతరించడంతో ప్రకృతి సమతుల్యత కోల్పోయి పలు వైపరీత్యాలకు దారితీస్తుందని తెలిపారు. మానవ తప్పిదాలతో జంతుజాలం తమ ఉనికిని కోల్పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జంతు రక్షణకు వన్యప్రాణి సంరక్షణ చట్టం, హింస నివారణ చట్టాలను చేస్తూ జంతు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందన్నారు. ఈ చట్టం మేరకు జంతువులను, పక్షులను, నీటిలో జీవించే జలచరాలను హింసించి, హాని కలిగించిట్లైతే శిక్షార్హులు అవుతారన తెలిపారు. వీధుల్లో తిరిగే జంతువుల పట్ల కరుణ చూపించాలని, హింసకు గురిచేయరాదని, పక్షులు నివసించే చెట్లను నరకవద్దని, పశువులు, జంతువులు, పక్షులను రవాణా చేయునప్పుడు తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలను పాటించాలన్నారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగనిరోధక టీకాలు వేయించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ గాయత్రీదేవి, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వసంత కుమారీ, డిపిఓ సరేష్ మోహన్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మాఘ స్నానాలతో పుణ్యఫలం

## ఏడుపాయల్లో భక్తుల సందడి

**పాపన్నపేట, జనవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం శనివారం మాఘ అమావాస్య పర్వదినాన్ని పురష్కరించుకుని భక్తులతో పులకరించి పోయింది. మంజీరా నదిలో, చెక్ డ్యాంలలో పుణ్యస్నానాలు ఆచరించి తన్మయత్వం పొందారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి 1లక్షకు పైగా భక్తులు తమ పిల్లా పాపలతో చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకోవడంతో అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్‌లు తగు చర్యలు తీసుకున్నారు. ఆలయాన్ని రంగు రంగు ప్రత్యేక పూజలతో అందంగా ముస్తాబు చేశారు. రాత్రి పూట ఆలయం జిగేలు మనేలా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయానికి భక్తులు పెద్దగా చేరుకోవడంతో ఎలాంటి అలజడులు కల్గకుండా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

**వాహనాల పర్కింగ్‌తో భక్తులకు ఇబ్బందులు**

ఏడుపాయల వనదుర్గా భవాని మాత దర్శనానికి సదూర ప్రాంతాల నుంచి భక్తులు వాహనాల్లో ఆయలానికి చేరుకోగా వాహనాలను పార్కింగ్ చేసేందుకు ఇబ్బందుల పడ్డారని చెప్పవచ్చు. వాహనాలను ఆలయానికి బహు దూర ప్రాంతాంలో పార్కింగ్ చేసే అవకాశం ఉండటంలో భక్తులు అమ్మవారి దర్శనానికి కాలినడకన వెళ్లి దర్శించుకోవాల్సి రావడంతో భక్తులకు ఇబ్బందులు తప్ప లేదని చెప్పవచ్చు.


ఏడుపాయల్లో మాఘ స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

**ఆధ్యాత్మిక సంతరించుకునేలా అమ్మవారి అలంకరణ**

మాఘ అమావాస్యను పురష్కరించుకుని ఆలయ గర్భగుడిలో కొలువున్న వనదుర్గా భవాని మాత విగ్రహాన్ని ఆధ్యాత్మికత సంతరించుకునేలా అందంగా అలంకరించారు. పట్టు వస్త్రాలు, బంగారు ఆభరనాలు, వజ్ర వైడుర్యాల హారాలతో, రంగు రంగు పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

**అమ్మవారిని దర్శించుకున్న డైరెక్టర్**

ఏడుపాయల వనదుర్గా భవాని మాతను నాలుగు రాష్ట్రాల ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న దేవేందర్‌రెడ్డిని ఆలయ మర్యాదాలతో ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలుకగా ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**బందోబస్తును పరిశీలించిన ఎస్పీ**

ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయానికి సదూర ప్రాంతాల నుంచి లక్షకు పైగా భక్తులు ఆలయానికి చేరుకుంటారని ముందుగానే ఊహించిన అధికారులు అందుకు తగ్గ ఏర్పాట్లు సైతం చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అవస్థలు కల్గకుండా ఆలయ కమిటి బాధ్యులు ముందుగానే తగు ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం పోలీసులు ఏర్పాటు చేసిన బందోబస్తును జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ప్రత్యేకంగా పరిశీలించారు. పుణ్యస్నానాల కోసం ఏర్పాటు చేసిన షవర్ల వద్ద స్నానాలు చేసేలా, లోతట్టుకు వెళ్లి స్నానాలు చేయవద్దని భక్తులకు సూచించారు. కార్యక్రమంలో మెదక్ డిఎస్‌పి సైదులు, మెదక్ రూరల్ సిఐ షేఖ్ లాల్ మదర్, ఆయా సర్కిల్‌లోని ఎస్‌ఐలు, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


ఏడుపాయల వనదుర్గా భవానిమాతను దర్శించుకుంటున్న భక్తులు

## వయస్సు పైబడినా మీరు నేటి యువతకు

# మార్గదర్శకంగా నిలుస్తారు

**ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**

**మెదక్ అర్బన్, జనవరి21 ప్రభాతవార్త:**
వయస్సుకు రిటైర్మెంట్ లేదని, వయస్సు పైబడినా యువకుల్లా క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనడం ముదాహమని, నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. నేడు యువత చరవాణిలు, వీడియో గేమ్స్‌కు ఇచ్చినటువంటి ప్రాధాన్యత క్రీడలకు ఇవ్వడం లేదని అన్నారు. శనివారం ఇందిరా గాంధీ స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహించే నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తొమ్మిదవ తెలంగాణ స్టేట్ ఛాంపియన్ షిప్-2023 అథ్లెటిక్స్ క్రీడా పోటీలను క్రీడాజ్యోతిని వెలిగించి, క్రీడల పతాకాన్ని ఆవిష్కరించి వారి నుండి గౌరవ వందనం స్వీకరించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 35 సంవత్సరాల నుండి 95 సంవత్సరాల వయస్సు పైబడిన వారు ఈ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం విశేషమన్నారు. 25 జిల్లాల నుండి 23 క్రీడ అంశాలలో 715 మంది క్రీడాకారులు ఈ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇక్కడ గెలుపొందిన వారు ఫిబ్రవరి 15, 16న హర్యానాలో జరిగే అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని, అక్కడ మంచి ప్రతిభ కనబరిచిన వారికి సన్మానం ఏర్పాటు చేసానతమని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. వయస్సుతో సంబంధం లేకుండా హైజంప్, లాంగ్‌జంప్ పోటీల్లో పాల్గొన్న వారిని చూసి యువత స్ఫూర్తి పొందాలని కోరారు. క్రీడల ద్వారా శారీరక ధృడత్వం కలిగి ఉల్లాసంగా ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత మెదక్ జిల్లా కేంద్రం ఏర్పడి ఏడున్న కోట్లతో సింథటిక్ ట్రాక్‌ను ఏర్పాటు చేసుకొని నేడు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏప్రిల్ మాసంలో జిల్లాకు వచ్చే అవకాశం ఉందని, ఆ సందర్భంగా క్రీడాకారులకు వసతికి హాస్టల్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. వచ్చే స్పోర్ట్స్ మీట్ కూడా మెదక్‌లో నిర్వహించేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్‌లో పాల్గొని షాట్‌పుట్ వేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ ఆర్గనైజేషన్ కమిటీ చైర్మన్ దేవేందర్‌రెడినడ, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజు, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులుగౌడ్, మ్రరి లక్ష్మారెడ్డి, కౌన్సిలర్లు రాగి వనజ, ఆర్‌కె. శ్రీనివాస్, లక్ష్మీనారాయణగౌడ్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, ప్రవీణ్‌గౌడ్, కృష్ణగౌడ్, జుబేర్ బాణీ తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# వాల్టా చట్టానికి తూట్లు

**- ఇసుక అక్రమార్కులకు అధికారుల అండదండలు**
**- ప్రభుత్వ ఆదాయానికి గండి**

**సంగారెడ్డి బ్యూరో జనవరి 21,ప్రభాతవార్త:**
వాల్టాచట్టం అక్రమ ఇసుకరవాణ దారులకు చుట్టంగా మారిందని సంగారెడ్డి నియోజవర్గం పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. వాల్టాచట్టంను ఆమలు చేయాల్సిన అధికారులు తమకేమి పట్టనట్టు వ్యవహరిస్తుండటంతో అక్రమ ఇసుక రవాణ యదేచ్చగా సాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతనెల 6న, సంగారెడ్డి నియోజకవర్గంలోని బ్యాతోల్ గ్రామంలో అక్రమ ఇసుక రవాణను పరిశీలించడానికి వెళ్ళిన ఇద్దరు మైనింగ్ అధికారులపై దాడి జరిగింది. ఈదాడి జిల్లాలో సంచలనం కలిగించింది. దాడిలో గాయపడిన అధికారుల పిర్యాదు మేరకు పోలీసులు కెసులు నమోదు చేశారు. కెసులున మోదు చేసినప్పటికి బ్యాతోల్ గ్రామం పరిధి నుండి ఇసుక రవాణ ఆగడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులపై జరిగిన దాడి ఘటన మరువక ముందే ఇసుక రవాణ యదావిధిగా సాగుతుందని స్థానికులు పులవురు ఆరోపిస్తున్నారు. మైనింగ్ అధికారులపై ఇసుక అక్రమ రవాణ దారులు జరిపి దాడితో అదికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాల్సి ఉండగా, నిర్లక్ష్యం వ్యవహరించడం దేనిక సంకేతమని స్థానికులు పలువురు ప్రశ్నిస్తున్నారు. యదావిధిగా ఇసుకను తయారుచేసి, రవాణా చేయడం జరుగుతున్న సంబందిత అధికారులకు చలనం లేకపోవడం గమనర్హం. ఇసుక అక్రమ రవాణాకు సంగారెడ్డి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలు స్వర్గదామంగా మారాయనేఆరోపణలున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో దోచుకున్నోడికి దోచుకున్నంత అన్నచందగా మారిందనే ఆరోపణలున్నాయి. అదికారులను మచ్చిగ చేసకుంటే తమ వ్యాపారానికి డోక ఉండదనే పరిస్థితి నెలకొందని, ఆరోపణలు ఉన్నాయి. అక్రమాలను ఆరికట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యపు నిద్రపోతుంటే అక్రమ రవాణ యదేచ్చగా సాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కంది మండంలోని వివిద గ్రామాలలో ఇసుక అక్రమ రవాణ బహిరంగా రహస్యంగా మారినా, పట్టించుకునేవారు కరువయ్యారని వివిద గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబందిత అధికారులు తమకు పట్టనట్లు వ్యవ హరిస్తుండటంతో పగలు కృత్రిమ ఇసుకను యతారు చేసి, రాత్రి సమయంలో అక్రమ రవాణా సాగుతుందిని వారు ఆరోపిస్తున్నారు. మాముళ్ల మత్తులో జోగుతున్న ఆదికారులు, ఇసుక ఆక్రమ రవాణ దారులకు వత్తాసు పలుకుతుండటంతో వారి ఆగడాలు యదావిధిగా సాగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. నెలకు కొంత చొప్పున ఫిక్స్ చేసి మరీ వసూలు చేస్తున్నాట్లు ఆరోపణలు ఉన్నాంయి. సంగారెడ్డి నియోజకవర్గంలోని కంది మండలం బ్యాతోల్ పరిసర గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మాముళ్ళలకు అలవాటు పడిన అధికారులు, స్వప్రయో జనాలకే ప్రాధాన్యం ఇస్తుండటంతో, అక్రమార్కులు ఆడిందే ఆట, పాడిందే పాటగా వ్యవహారం సాగుతుందని వారు ఆరోపిస్తున్నారు. ఇసుకను తయారు చేసి, యదేచ్చగా తరలిస్తున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని వారు అరోపిస్తున్నారు. బ్యాతోల్ గ్రామ సమీపంలోని వాగులోని నీటిని వినియోగిస్తూ ఇసుక తయారు చేస్తూన్నారని వారు ఆరోపిస్తున్నారు. వాగు సమీపంలో ఇసుకను తయారు చేయారుచేసి తరలిస్తున్నారని తెలిపారు. ఇసుత తరలింపులో అధికారుల ప్రమేయం లేనిదే, ఇంతా దర్జాగా తరలింపు సాద్యం కాదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాల్లా చట్టం ఇక్కడ కాగితాలకే పరిమితమైందని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణను ఆరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈవిషయమై కంది ఆర్.ఐ.మల్లికార్జున్‌ని వివరణ కోరగా బ్యాతోల్‌కు సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటామని అన్నారు.


ఇసుక తయారీలో ఉపయోగిస్తున్న యంత్రం

## వివోఏలకు కనీస వేతనం 15 వేల రూపాయలకు పెంచాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరావు**


సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, జనవరి 21, ప్రభాతవార్త:**
వివోఏలకు కనీస వేతనం 15 వేల రూపాయలకు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివోఏలకు కనీస వేతనం 15 వేల రూపాయలు పెంచాలంటూ శనివారం సిఐటియు ఆధ్వర్యంలో వివోఏలు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రస్తుతం వివోఏలకు 2900 రూపాయల సెర్ప్ ద్వారా గౌరవ వేతనం వస్తుందని, గ్రామ సమాఖ్య ద్వార 2 వేల రూపాయలు వస్తున్నాయన్నారు. గౌరవ వేతనం ఏ మాత్రం సరిపోవడం లేదని, ప్రతి రోజు విధులు నిర్వహిస్తు పని ఒత్తిడికి గురి అవుతున్నారని, ఏపీఎం ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. వచ్చే బడ్జెడ్ సమావేశాల్లో వివోఏలకు వేతనాలు పెంచే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు నీలవేణి, ఇతర వివోఏలు పాల్గొన్నారు.

## రేషన్‌బియ్యం కొనుగోలు దారుల రీఎంట్రీ!

**హుస్నాబాద్, జనవరి21, ప్రభాతవార్త**
గత నాలుగుమాసాలుగా హుస్నాబాద్ సర్కిల్‌ఇన్స్‌పెక్టర్‌గా ఎర్రల కిరణ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం భయంతో పద్దుమణిగిన రేషన్‌బియ్యం అక్రమరవాణా మళ్ళీ షురూ చేసినట్లు సమాచారం. సిఐ కిరణ్ బాధ్యతలు చేపట్టిన తరుణంలో రేషన్‌బియ్యం కొనుగోలు దారులను తీవ్రంగా హెచ్చరించి దాడులు జరిపి అరొకట్టేందుకు తీసుకున్న చర్యల మూలంగా ఎవరూ రేషన్ బియ్యం కొనుగోలు చేయకుండా ఉన్న దరిమిలా చప్పపడిపోయిన బియ్యం కొనుగోలుదారులకు మళ్ళీ రెక్కలు వచ్చిన చందంగా ఊరిలో గ్రామాల్లో పడి ఇంటింటా బియ్యం కొనుగోలు చేస్తున్న దృశ్యాలు సహజంగానే గానే దర్శనమిస్తున్నాయి. ఇదిలా ఉండగా హుస్నాబాద్ పట్టణంలోని ఒక సామాజికవర్గానికి చెందిన కుటుంబం తాము బహిర్గతం కాకూడదనే సాకుతో ఆ కుటుంబీకులు తమ ఇంటిలోని మహిళలను పంపి బియ్యం కొనుగోలు చేయిస్తున్నట్లు పకా సమాచారం అందింది. ఇంత కాలం అన్నీ తానై చూసుకున్న వారి సామాజికవర్గానికి చెందిన ఓ పెద్దమనిషి ఇక నుండి తనకు ఎలాంటి ప్రమేయం ఉండదని చెప్పుకుంటూనే అంతర్గతంగా ప్రోత్సహం ఇస్తున్నట్లు వినికిడి. ఇదిలా ఉండగా ఇక్కడ కొనుగోలు చేసిన బియ్యంను ఇతర రాష్ట్రాలకు తరలించేందకు గాను పట్టణ శివారుల ప్రాంతాలను అలాగే ఉమ్మడి సమీప జిల్లాల ప్రాంతాల్లోనూ డెనలు ఏర్పాటు చేసుకుని తరలిస్తున్నట్లు సమాచారం. హుస్నాబాద్ సమీపంలోని గ్రామమైన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బొమ్మనపల్లిలో ఈ రహస్యడెన్‌ను నిర్వహించి అక్కడి నుండి బియ్యంను ఇతర రాష్ట్రాలకు తరలించారని చెబుతున్నారు. గత నాలుగు మాసాలుగా హుస్నాబాద్ సిఐ కిరణ్ పేరును చెపుతూ సార్ తెలిస్తే ఊరుకోడని అంటూ రేషన్ బియ్యం అబ్ధిఆరులనుండి కేవలం ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేసి రవాణకు పాల్పడిన అక్రమార్కులు ఇపుడు పదిరూపాయలకు కొనుగోలు చేస్తూ బియ్యం రవాణకు పాల్పడుతున్నారు. ఈ అక్రమ బియ్యం కొనుగోలు రవాణ విషయంపై పట్టణ పోలీస్‌యంత్రాంగం దృష్టి కేంద్రీకరించి అరికట్టాల్సిన అవసరం ఎంతైన ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.


రేషన్‌బియ్యం సరఫరా దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి సీనియర్ నేత కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

## పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలి

**పటాన్‌చెరు, జనవరి 21, ప్రభాతవార్త:**
పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని బిజెపి సీనియర్ నేత కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ బొల్లారం మున్సిపల్ పరిధిలో ఎంతోమంది వలసలు వచ్చి ఇల్లు కట్టుకొని కార్మికులుగా పనిచేస్తూ నివసిస్తున్నారని ఎన్నడూ లేని విధంగా 500 రూపాలయు ఇంటి పన్ను ఐదువేల రూపాయలు చేశారని, ఎక్కడ నుండి తెచ్చి కట్టాలని, అసలే నిరుపేదలు, కార్మికులు, రోజువారి కూలీలు తమ తమ ఇంటి పన్నులు ఏ విధంఒగా కడతారని ఆయన ప్రశ్నించారు. పెంచిన ఇంటి పన్నులను వెంటనే సవరించి తగ్గించాలని లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయి కిరణ్‌రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యురాలు టి మేఘనారెడ్డి, మహిళా మోరాఛ్చ అధ్యక్షురాలు డి స్రవంతిరెడ్డి, శారద, బొల్లారం బిజెపి ప్రధాన కార్యదర్శి నల్లోల అరుణ్ కుమార్, రోహిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 28న కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నంగునూర్, జనవరి 21, ప్రభాతవార్త :**
భవన నిర్మాణరంగంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 28న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ అనుబంధ బిల్డింగ్ అండ్ ఇతర నిర్మాణ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం నంగునూర్ మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల యూనియన్ ధర్నా కరపత్రా లను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందిస్తానన్న మోటారు సైకిళ్లు వెంటనే అందించాలన్నారు. 55 యేండ్లు పూర్తి చేసుకున్న ప్రతి కార్మికునికి నెలకు రూ. 5వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఇండ్లు లేని కార్మికులకు డబుల్ బెడ్ రూం అందించాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే భవిష్య త్‌లో అందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎడ్ల ప్రమోద్, పోలోజు నగేష్‌చారి, గూడ రజినీకర్‌రెడ్డి, రాజమౌళి, రాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగ మానస దేవి అమ్మవారికి దశమ వార్షికోత్సవం

**నంగునూర్, జనవరి 21, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని నంగునూర్‌లో స్వయాంభూగా వెలసిన శ్రీ నాగమానసా దేవి అమ్మవారి 10 దశమ వార్షికోత్సవం సందర్భంగా శని వారం రాజపురోహితులు శ్రీ అదిరాల సాయినాథ్ శర్మ చేతుల మీదుగా వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో గోవర్ధనరామా చారి, అలయ పూజారి శంబునిగారి అనందాచారి, సాదుల రాజు, చేగురి నర్సింలు, షోలాపూర్‌పర్శి సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన



జాతరలో పాల్గొన్న భక్తులు

# బండమీది జాతర

**నంగునూర్, జనవరి 21, ప్రభాతవార్త :**
మాఘ అమావాస్యను పురస్కరించుకొని మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో కొలువైన దత్తాత్రేయ స్వామి అలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. అలయ ధర్మకర్తలు చీకోటీ వంశస్థులు ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యం సమర్పించి జాతరను ప్రారంభించారు. అలయం ఏడాదికి ఒక రోజు తెరిచి ఉండడంతో చుట్టుపక్క ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పవిత్ర గుండంలో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. మహిళలు అలయ సమీపంలో ఉన్న మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. యువకులు రాజగోపాల్‌పేట సరిహద్దులో ఉన్న గుబ్బడి గుట్ట ఎక్కి ప్రకృతి అందాలను తిలకించారు. చీకటి పడగానే ప్రత్యేక పూజలు నిర్వహించి అలయాన్ని మూసివేయడంతో జాతర ముగిసింది.

### దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు

నంగునూర్ మండలం పాలమాకుల గ్రామంలో గుబ్బడి గుట్టపై వెలిసిన దత్తాత్రేయ స్వామికి శనివారం మాఘమావాస్య సందర్భంగా మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేవుని కృపకు పాత్రులు కావాలని భక్తి మార్గంలో నడువాలన్నారు.

### చిన్నకోడూరులో..

చిన్నకోడూరు మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సలెంద్రి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా భక్తులు శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు దేవాలయ అర్చకులు సంగీత శర్మ అధ్వర్యంలో నిర్వహించారు. చిన్నకోడూరు ఎంపిటిసి పానుగంటి శారద రమేష్ దేవాలయంలో అభిషేకం, పూజలు నిర్వహించారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. దేవాలయ చైర్మన్ వంశపారపర్య ధర్మకర్త పానుగంటి నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

### తొగుటలో..

మండల పరిధిలోని వెంకట్రావుపేట వెంకటేశ్వర స్వామి జాతరకు శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మెదక్ ఎంపి, బిఆర్ఎస్



వెంకట్రావుపేటలో పూజలు నిర్వహిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

## జాతీయ ఓటరు దినోత్సవ రథాన్ని ప్రారంభిన జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 21, ప్రభాతవార్త:**
ఈ నెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకునొ కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ శనివారం కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇట్టి ప్రచార రథం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఓటర్లకు అవగాహన కల్పిస్తూ తిరుగుతుందన్నారు. జనవరి 21న సంగారెడ్డి నియోజకవర్గం నుండి అందోల్ కు వెళుతుందని, 22న అందోల్ నుండి నారాయణఖేడ్ కు, 23న నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి జహీరాబాద్‌కు 24న, జహీరాబాద్ నుండి పటాన్ చెరుకు వెళుతుందని తెలిపారు. జనవరి 25న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించు జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటుందని తెలిపారు. ప్రచార రథంతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారులు ఆయా నియోజక వర్గాలలో జాతీయ ఓటరు దినోత్సవం, తదితర అంశాలపై ప్రజలకు తమ కళాజాత కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## మాఘమాస్య పర్వదినానా రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**దుబ్బాక( అక్బర్‌పేట భూంపల్లి), జనవరి 21, ప్రభాతవార్త:** మాఘమాస్య పర్వధినాన్ని పురస్కరించుకుని అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని రామేశ్వరంపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు తెల్లవారు జాము నుండి మాఘమ స్నానాలు ఆచరించి భక్తి శ్రద్దలతో ధైవ దర్శనం చేసుకున్నారు. మాఘమ అమవస్య రోజున కూడవెల్లి వాగులో స్నానాలు ఆచరిస్తే సకల పాపాలు తొలుగుతాయని భక్తుల నమ్మకం. ఇదే మాఘమ అమవస్య రోజున శ్రీరాముడు ఇదే మూడు వాగులు కూడిన చోట ఇసక లింగాన్ని చేసి స్నానం ఆచరించడాని భక్తుల నమ్మకం అందుకే ఇదే రోజున భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి పుణ్య స్నానాలు ఆచరిస్తారు. దేవాలయానికి నియోజకవర్గ ప్రజలే కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లా, నిజామబాద్ జిల్లా, కరీంనగర్ జిల్లాలకు చెందిన ప్రజలు ధైవ దర్శనం చేసు కుంటారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తుతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అలాగే భూంపల్లి ప్రాథమిక వైద్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు బారికేట్ల నుండి క్యూలైన్లో వెలుతూ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుంటున్నారు.

## దళితుల అభ్యున్నతి కోసమే దళిత బంధు

**-జడ్పీ ఛైర్మన్ రోజా శర్మ**



స్థాయి సంఘ సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ రోజా శర్మ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
దళిత బందు పొందిన లబ్ధిదారులు ఆర్థికంగా ముందుకు వచ్చేలా సంబంధిత అధికారులు సలహాలు, సూచనలు ఇస్తూ వారిని మానిటరింగ్ చేయాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ వేలేటి రోజాశర్మ సూచించారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన 1,5,6,7వ స్థాయి సంఘ సమావేశాల్లో అమె పాల్గొని మాట్లాడారు. దళితుల కుటుంబాల్లో వెలుగులు నింపడానికే రాష్ట్ర ప్రభుత్వం దేశంల ఎక్కడా లేని విధంగా దళిత బందు పథకం అమలు చేస్తుందన్నారు. దశల వారీగా ప్రతి దళిత కుటుంబానికి సీఎం కేసీఆర్ అధ్వర్యంలో దళిత బందు అందించడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేసేలా కృషి చేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మనవూరి మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రైతులకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా అధికారులు ఎప్పటికపుడు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అర్ అండ్ బీ అధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ఎస్సీ కార్పోరేషన్ ఈడీ బీఎన్ రామాచార్య, బీసీ కార్పోరేషన్ ఈడీ ఈసీ సరోజన, పంచాయతీరాజ్, అర్ అండ్‌బీ అధికారులు శ్రీనివాసరావు తదితరులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అంతకు ముందు ఇటీవల మరణించిన చేర్యాల జడ్పీటీసీ మల్లేశం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## రాములవారి జాతరకు తరలివచ్చిన భక్తులు

**మిరుదొడ్డి, జనవరి 21, ప్రభాతవార్త :**
ప్రతి యేటా మాఘ అమావాస్య రోజున మండల పరిధిలోని అల్వాల శివారులో గల కూడవెల్లి వాగుపై వెలసిన సీతారామాలయంలో రాములోరి జాతర శనివారం భక్తులతో కిటకిటలాడింది. మాఘ అమావాస్య సందర్భంగా ఉదయం వేకువ జామునుంచే భక్తులు పవిత్రమైన కూడవెల్లి వాగులో పుణ్య స్నానమాచరించి శ్రీ సీతారాముల వారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. మండలంలోని మిరుదొడ్డి, అల్వాల, అందె, చెప్యాల, మల్లుపల్లి, లింగుపల్లి, కాసులాబాద్ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అనవాయితీగా ఎడ్ల బండ్లతో జాతరలో ఊరేగించారు. కాగా జాతరలో మెదక్ ఎంపీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అలయ కమిటీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డిని పూల మాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అయన వెంట ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు గజ్జెల సాయిలు, సూకూరి లక్ష్మి లింగం, వల్లాల సత్యనారాయణ, పోలీసు రాజు, రాములు, కిష్టయ్య, దిలీప్, సుతారి నర్సింహులు, అహ్మద్ తోట అంజిరెడ్డి, గొట్టం రాధాక్రిష్ణ, భైరయ్య, దార మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కాలమనిని ఆవిష్కరించిన కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 21, ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ శనివారం నాడు జిల్లా అదనపు కలెక్టర్ రాజర్షి షా లతో కలిసి సంగారెడ్డి జిల్లా గజిటెడ్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్-2023ను ఆవిష్కరించడం జరిగింది. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఏ విధమైన సమస్యలు ఉన్నచో తక్షణమే నా వద్దకు తీసుకువచ్చి పరిష్కరించుకోమని గజిటెడ్ ఉద్యోగుల సంఘం సభ్యులు తెలియజేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి వైద్యనాథ్, కార్యదర్శి ఏవిజికె ప్రసాద్, కోశాధికారి డాక్టర్ సంతోష్ కమార్, సుంకోజు, ఉపాధ్యక్షులు జగదీష్, సంయుక్త కార్యదర్శి రాజారెడ్డి, క్రీడల కార్యదర్శి వెంకటేష్, సంఘం సభ్యులు పర్వతాలు, షాబొద్దీన్, శంకర్, ప్రవీణ్ చారి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు యోధుడు లెనిన్

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్**

**హుస్నాబాద్, జనవరి21, ప్రభాతవార్త**
కమ్యూనిస్టు యోదుడు వ్లాదిమిర్ లెనిన్ అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ అన్నారు. శనివారం రోజున ఆయన 99వ వర్ధంతి కార్యక్రమాన్ని హుస్నాబాద్ పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో పార్టీ నాయకులతో కలసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ఎండి అక్బర్, స్వాతి, సాయి ప్రసాద్‌రెడ్డి, శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



లెనిన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

## కానుకుంట పాఠశాల విద్యార్థుల ఆనందం

**గుమ్మడిదల, జనవరి 21, ప్రభాతవార్త:**
ప్రాథమిక పాఠశాలలో కనీసం విద్యార్థులు చేతులు కడుకోవడానికి కూడా నీరులని వైనం. విద్యార్థుల గోస చూడలేక గ్రామ యువకులు తమ సొంత నిధులతో స్వయంగా నీటి కులాయికి, పాఠశాలకు మరమ్మత్తులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కానుకుంగా గ్రామ యువకుడు మాట్లాడుతూ మా బడిలో చాలి చాలని నీటితో అవస్థలు పడుతున్నాం అని, విద్యార్థులు గ్రామ యువజన సంఘాల అధ్యక్షులు సొమ్మాల్ల యాదగిరి తెలియ పరచగా, ఆయన వెంటనే స్పందించి తన మిత్రుడితో ఆకుల నాగరాజ్ కలిసి వారే స్వయంగా పైప్‌లైన్ మరమ్మతులు చేసి కొత్త నల్లాలు బిగించి, విద్యార్థుల నీటిగోస తీర్చారు. రాష్ట్ర ప్రభుత్వ పకడ్బందీగా నిర్వహిస్తున్న "మన ఊరు-మన బడి" కార్యక్రమం అవసరం అయిన బడులకు కాకుండా అద్దాల బడులకు మాత్రమే ఎందుకు పరిమిత్తం అయ్యిందని ప్రశ్నించారు. ఇకనైనా రెండో విడత జాబితాలో కానకుంట పాఠశాలను చేర్చేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, జిల్లా పాలనాధికారికి నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల అధ్యక్షుడు సోమోల్లా యాదగిరి, నరాల బలారం, ఆకుల నాగరాజు, దాచారం నర్సింహా, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్‌గా రజనీతిరుపతిరెడ్డి

**-ఉపాధ్యక్షులుగా రామోజు రజిత నియామకం**

**హుస్నాబాద్, జనవరి21, ప్రభాతవార్త**
హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్‌గా మీర్జాపూర్ గ్రామానికి చెందిన ఎడబోయిన రజినితిరుపతిరెడ్డిని నియమిస్తూ శనివారం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం జివో విడుదల చేసింది. ఈ మేరకు ఉపాధ్యక్షులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన రామోజు రజితక్రిష్ణాచారిని నియమించగా మార్కెట్‌కమిటీ డైరెక్టర్లుగా పెసరు శ్రీనివాస్, కొత్త కైలాసం, బొంకూరి వీరయ్య, చెన్నబోయిన దేవేందర్, అలుమల్ల ప్రభాకర్‌రెడ్డి, గాదగోని కొమురయ్య, మాలోతు సీతారాం, బత్తుల శ్రీకాంత్, పంజా సంపత్, చొప్పరి శ్రీనివాస్, జిల్లా రవిందర్, కొత్త శ్రీనివాస్‌లు ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపద్యంలో జిల్లా మంత్రి తన్నీరు హరీష్‌రావు సమయం తీసుకుని ప్రమాణస్వీకారం చేయనున్నట్లు సమాచారం.

## సమస్యలపై అధికారులకు పట్టింపులేదా?

**-వైఎస్ఆర్‌టిపి నియోజకవర్గ నాయకులు మల్లిఖార్జునరెడ్డి**

**హుస్నాబాద్, జనవరి21, ప్రభాతవార్త**
రైతుల సమస్యలపై అధికారులకు పట్టింపులేదా అని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లిఖార్జునరెడ్డి మండిపడ్డారు. శనివారం రోజున పట్టణంలో రైతులు సాగు చేస్తున్న వరి పొలాలను పార్టీ నాయకులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు సాగు చేసిన వరిపంటకు 15రోజులల్లోనే మొగి పురుగు తగిలి పంటల నష్టం జరుగి రైతులంతా ఆందోళన చెందుతూ పర్టిలైజర్ షాపులవైపు పరుగు పెడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా రైతుల కోసం పనిచేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అధికారులు రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి వరిసాగుకు వచ్చే వ్యాదులు, నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు బడుగు రమేష్, జిల్లా యూత్ నాయకులు గట్టు సాయి, కాయిత లక్ష్మారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలువ నిర్మాణానికి భూమిపూజ

**హుస్నాబాద్, జనవరి21, ప్రభాతవార్త**
పట్టణంలోని రెండవ వార్డులో శనివారం రోజున మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న రూ20లక్షల ప్లాన్ గ్రాంట్ నిధులతో మురుగు కాలువల నిర్మాణానికి స్థానిక కౌన్సిలర్ బోజురమాదేవిరవిందర్‌తో కలసి భూమిపూజ నిర వ్రహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టర్ నాణ్యతతో కూడిన పనులను త్వరగా పూర్తి చేసి వాడుకలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు గోవింద రవి, దొడ్డి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, నాయకులు బొల్లి శ్రీనివాస్, కమిషనర్ రాజమల్లయ్య, మున్సిపల్ అధికారులు సాయి ప్రణీత్, జాలిగం శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్ విడుదల చేయకుంటే ప్రగతి భవన్ ముట్టడిస్తాం

**-ఏఐపిఎస్‌యు కోకన్వినర్ సుజిత్‌కుమార్**

**హుస్నాబాద్, జనవరి21, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజ్ రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు విడుదల చేయకుంటే ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం కో కన్వినర్ గడిపె సుజిత్ హెచ్చరించారు. శనివారం రోజున పట్టణ కేంద్రంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ నుండి విద్యార్థులకు ఫీజ్‌రియం బర్స్ మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతుందన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు శివ, సాయి, రవి, కృష్ణ, ప్రవీణ్, స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనులు ప్రారంభించిన ఎంపిపి

**అక్కన్నపేట, జనవరి21, ప్రభాతవార్త**
మండలంలోని గండిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పంచరాయి తండాలో శనివారం రోజున అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మిభీలు నాయక్ భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ సహకారంతో గిరిజన తండాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో తండాలకు ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, అక్కన్నపేట ఎంపిటిసి పెసరు సాంబ రాజు, ఎంపిటిసి బానోతు ప్రమీలసోమనాయక్, మలిచేరుతండా సర్పంచ్ బానోతు మల్లేశం, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నరసింహాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-రామవరం ఎంపిటిసి లింగాల శ్రీనివాస్**

**అక్కన్నపేట, జనవరి21, ప్రభాతవార్త**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున అక్కన్నపేట మండలం రామవరం గ్రామ ఉన్నత పాఠశాలలో 73వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపధ్యాయులు రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంపీటీసి లింగాల శ్రీనివాస్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రానించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటి తిరుపతి, ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, శ్రీనివాస్, రమేష్, వీరప్రతాప్, ఇంద్ర, భవాని విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల వృత్తి ఎంతో గౌరవప్రదమైనది

**-ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎసిపి రమేష్**

**గజ్వేల్, జనవరి 21 (ప్రభాతవార్త):**
ఫోటోగ్రాఫర్ల వృత్తి అనేది ఎంతో గౌరవప్రదమైనదని, ప్రతి వ్యక్తి యొక్క జీవితంలోని ఆనందాలను మధుర క్షణాలను కేవలం ఫోటోల ద్వారానే జ్ఞాపకం చేస్తాయన్నారు. శనివారం గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్స్ మరియు వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్‌కు లెటర్‌ప్యాడ్, ఐడి కార్డులను ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్, ఏసిపి రమేష్‌లు మాట్లాడుతూ ఈ ఫోటోగ్రఫీ వృత్తిలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని వాటిని తట్టుకునే ఫోటోగ్రాఫర్లు తీసే ప్రతి ఫోటో వినియోగదారునికి నచ్చేవిధంగా ఉండాలని ఎన్నో వ్యయప్రయాసాలకు ఒర్చుకొని ముందుకు సాగుతారన్నా రు. రాత్రి పగలు అనే తేడా లేకుండా ప్రయాణాలు చేసే ఫోటోగ్రాఫర్లు ప్రతి ఒక్కరూ తప్పకుండా ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు.

## రోగులకు నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ డాక్టర్లు

**బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్**

**పటాన్‌చెరు, జనవరి 21, ప్రభాతవార్త:** రోగులకు నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ డాక్టర్లపైన చర్యలు తీసుకోవాలని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్‌చెరు జెడ్పిటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం పటాన్‌చెరు మండలం ముత్తంగా లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గడీల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో సమయానికి సరైన సిబ్బంది ఉండడం లేదన్నారు. ఆసుపత్రలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న వ్యక్తి గాయపడిన యువకుడికి తానే కుట్లు వేయ్యడం చూస్తుంటే వైద్యుల నిర్లక్ష్యం ఎంత ఉందో గమనార్హం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యం వహించిన తీరు సరియైనది కాదని విమర్శించారు. రోగిపట్ల కుట్లు వేసిన సంఘటన జరిగిన రోజు నిర్లక్ష్యం వహించిన ప్రతి ఒక్కరినీ తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. వైద్య, ఆరోగ్య శాఖమంత్రి సొంత జిల్లాలో పరిస్థితి ఈ విధంగా ఉంటే, రాష్ట్రంలోని మిగతా ఆసుపత్రుల పరిస్థితి ఏ విధంగా ఉందో ఆలిచించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటనపై మీరు ఏ రకరమైన చర్యలు తీసుకుంటారో మాకు వివరణ ఇవ్వాలని, లేని పక్షంలో భారతీయ జనతాపార్టీ తరుపున పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుత్రిని, స్థానిక ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని గడీల శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపద్యాక్షులు సాయికుమార్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు జోగు ధన్‌రాజ్, బిజెవైఎం నాయకుఉల రాజ్ గోపాల్ యాదవ్, సంగమేశ్వర్, ఆదిత్యా, ఎస్ఆర్కే యువసేన సభ్యులు మచ్చ కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొగి పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

**-మండల వ్యవసాయాధికారి వసంత్‌రావు**

**జగదేవ్‌పూర్, జనవరి 21 (ప్రభాతవార్త):**
యాసంగిలో వరి పంట సాగు చేసే రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి వసంతరావు అన్నారు. శనివారం ఆయన బస్వాపూర్ గ్రామంలో వరి పంట పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పొలాలలో కాండం తొలుచు పురుగు సోకి కాండం కింది భాగంలో లార్వా ఆశించడంతో మొగి చనిపోతుందని గమనించామన్నారు. వరి నాటిన 10 రోజులకు ఎకరాకు 10 కిలోల కార్బోఫురాన్ 3జి గుళికలు లేదా కార్తప్ హైడ్రో క్లోరైడ్ 4జి గుళికలు 8 నుండి 10 కిలోలు వేయాలని తెలిపారు. గుళికలతో మొగి పురుగు నివారణకు రానియెడల మొదటి పిచికారిగా కార్తప్ హైడ్రోక్లోరైడ్ 50 శాతం ఎస్‌పి మందును 2 గ్రాములు లీటరు నీటికి లేదా కోరాజిన్ అనే మందు ఎకరానికి 60 మి.మి లేదా వయేగో అనే మందు ఎకరానికి 100 మి.మి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ క్లస్టర్ ఏఈఓ కిరణ్, రైతులు రాజిరెడ్డి, హన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి రూ.1.50 కోట్ల మంజూరు

**-బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి**

**మర్కుక్, జనవరి 21 (ప్రభాతవార్త):**
ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ నుండి ప్రాతినిథ్యం వహించడంతో గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ మర్కుక్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పాములపర్తి, కాశిరెడ్డిపల్లి గ్రామాలకు రూ.20 లక్షల చొప్పున, పాతూరు, నర్సన్నపేట, మర్కుక్, కర్కపట్ల, ఇప్పలగూడెం, దామరకుంట, చేబర్తి, అంగడికిష్టాపూర్ గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున, వర్ధరాజ్‌పూర్, శివారు వెంకటాపూర్, ఎర్రవల్లి, గణేష్‌పల్లి, భవానందపూర్, గంగాపూర్-యూసుఫ్‌గాన్‌పల్లి గ్రామాలకు రూ.5 లక్షల చొప్పున సుమారు ఒక కోటి 50 లక్షల రూపాయలు సిసి రోడ్ల నిర్మాణానికి మంజూరయ్యాయని తెలిపారు.

## వసంత పంచమి వేడుకలకు మంత్రికి ఆహ్వానం

**వర్గల్, జనవరి 21 (ప్రభాతవార్త):**



ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో ఈనెల 26వ తేదీ గురువారం రోజున శ్రీ వసంత పంచమి మహోత్సవం అత్యంత వైభవంగా జరుగనుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని శనివారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి తదితర ప్రముఖులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు అందజేశారు. ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకోవాలని వారు కోరారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం

**గజ్వేల్, జనవరి 21 (ప్రభాతవార్త):**
రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన తాలూకా స్థాయి ముగ్గుల పోటీ విజేతలకు శనివారం సత్యసాయి మందిరంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ ముగ్గుల పోటీలో 378 మంది మహిళలు పాల్గొనడం విశేషం. ప్రథమ బహుమతి ప్రొద్దుటూరి ప్రేమావతి, ద్వితీయ బహుమతి దుర్గం దీప, కొలపాక ప్రియాంక, తృతీయ బహుమతి రాచకొండ శ్రావణి, స్వరూపలతో పాటు మరో 50 మందికి ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి మాట్లాడుతూ రామకోటి భక్తసమాజం ఆధ్వర్యంలో దైవ, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, సామాజిక సమరసత జిల్లా అధ్యక్షుడు ఆకుల నరేష్‌బాబు, కౌన్సిలర్ గంగిశెట్టి చందనరవి, కల్లూరి రాములు, శ్రీహరి, శంకరయ్య, ఆంజనేయులుగౌడ్, 20వ వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూంలను పరిశీలించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

**రామచంద్రాపురం, జనవరి 21, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్‌లో తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం అపార్ట్‌మెంట్లను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు శనివారం పరిశీలించారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ లలన్‌సింగ్, నేతృత్వంలో దాదాపు 30 మంది సభ్యులు కొల్లూర్‌లో పర్యటించారు. ఎంఏయూడీ డైరెక్టర్ సత్యనారాయణ కమిటీ సభ్యులకు డబుల్ నిర్మాణాలు, పేదలకు అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఎస్ఆర్‌డిపి, సిఆర్ఎంపి ద్వారా క్వాలిటీ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి సదుపాయాలు, వాస్తు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కమిటీ సభ్యులకు వివరించారు. దాదాపు 124 ఎకరాల్లో తొమ్మిది ఫ్లోర్లతో 117 బ్లాకులను ప్రభుత్వం నిర్మిస్తోందని, 2018లో ప్రారంభించనున్నామని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద లక్షా యాభైవేలు, తెలంగాణ ప్రభుత్వం రూ. 7 లక్షల 50 వేలు మొత్తం 8 లక్షల 50 వేలు విలువగల ఈ ఇళ్లను ప్రభుత్వం ఉచితంగా పేదలకు అందిస్తోందని పేర్కొన్నారు. హాస్పిటల్స్, షాపింగ్ మాల్స్, కమర్షియల్ కాంప్లెక్స్, స్కూల్స్ లాంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు సంజయ్ సింగ్, రామలింగం, ఆరిఫ్, హేమామాలినీ, బెన్నీ జెన్నవన్, మోహన్ పాటిలన, రాజ్యసభ సభ్యులు సుభాషిన్ చక్రబోర్తి, గిరి రాజన్ కవిత పాఠిధార్, సంగారెడ్డి, హైద్రాబాద్ కలెక్టర్లు, జీహెచ్ఎంసీ ఓఎస్‌డి సురేష్, ఇతర అధికారులు ఈ పర్యటలో పాల్గొన్నారు.

# నేటి నుంచి కొమురవెల్లి మల్లన్న జాతర



ఆలయంలో మహిళా చైర్‌పర్సన్ సన్మానిస్తున్న దృశ్యం

## శనేశ్వరలయాన్ని సందర్శించిన రాష్ట్ర మహిళా చైర్‌పర్సన్

**కౌడిపల్లి ,జనవరి 21, ప్రభాతవార్త :**
మెదక్ జిల్లాలోని పేరుగాంచిన కౌడిపల్లి మండలంలోని వెలుమకన్న లోగల శనీశ్వరాలయాన్ని మహిళా చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి మాఘ శనివారం పురస్కరించుకుని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శనీశ్వర ఆలయం ప్రధాన అర్చకులు రాష్ట్ర మహిళ చైర్‌పర్సన్ నీతాలక్ష్మారెడిని, జిల్లా అదనపు కలెక్టర్ రమేష్‌ని అలయ అర్చకులు ఉమా శంకర్ శర్మలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రాల నడుమ శనీశ్వరాలయానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఎక్కడాలేని విధంగా ఏకశిలాతో నిర్మితమైన శనేశ్వర ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానాని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి వైస్ ఎంపీపీ నవీన్‌గుప్తా ఆయా పార్టీలకు చెందిన నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ ఢీ కొని వ్యక్తి మృతి

**బెజ్జంకి, జనవరి 21, ప్రభాతవార్త :**
ఇసుక లారీ ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబీకులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కూన రాములు కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. శుక్రవారం యధావిదిగా ఇంటి నుంచి కూలీ పనికి బయలు దేరి పని ముగించుకొని తన ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరి మార్గ మద్యలో బెజ్జ ంకి క్రాసింగ్ వద్ద గల రాజీవ్ రహదారి వద్ద రోడ్డు దాటు తుండగా టిఎస్ 08యుఎఫ్ 5252 అనే నంబరు గల లారీ కరీంనగర్ నుంచి హైదారాబాద్ వైపు ఇసుక లోడింగ్‌తో డ్రైవర్ అజాగ్రత్త, ఓవర్ స్పీడుతో రాములు ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలవగా 108లో చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య కోసం హైదారాబాద్‌లోని ప్రైవేటు అసుప త్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో పరిస్థితి విషమించి మృతి చెందిన ట్లు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన ఉర్సెషరీఫ్ ఉత్సవాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లా కేంద్రంలోని ముర్షద్‌గడ్డ దర్గాలో మతసామరస్యానికి ప్రతీకగా చిష్తీయా పీఠం అధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఉర్సే షరీఫ్ ఉత్స వాలు శనివారం ఘనంగా ప్రారంభమైనాయి. మూడు రోజుల పాటు నిర్వహించే 42వ ఉర్సె షరీఫ్, 27వ అరాధాన ఉత్స వాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి యేటా జనవరి నెలలో మాఘ అమావాస్య మొదలు కాగానే మూడు రోజుల పాటు దర్గా ఉర్సె ఉత్స వాలను నిర్వహిస్తారు. దర్గాలోని మత గురువుల సమాధులను భక్తులు దరి ్శంచుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శనివారం ఉద యం 10 గంటలకు యోగీశ్వరుల సమాధి పవిత్ర స్నానము, సాయం త్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు రసభరిత ఖవ్వాలి, ఊరేగిం పు, రాత్రి 2 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు వేద జ్ఞానామృ త ఖవ్వాలి నిర్వహించారు. భక్తులకు మూడు రోజుల పాటు అన్నదానం చేస్తున్నారు. దర్గా ఉర్సె ఉత్స వాలకు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, అంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు కులమతాలకు అతీతంగా తరలివ స్తున్నారు. ఉర్సె ఉత్స వాలలో పీఠాధిపతులు పాల్గొన్నారు. యోగీశ్వ రులు దాసుడైన అశ్రమ పీఠాధిపతి శ్రీ సద్గురు ఖాజా మహమ్మద్ హకీం షరీఫ్ చిస్తీ అధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగ కుండా తగు ఏర్పాట్లు చేశారు.

## వేంకటేశ్వర, కాలభైరవ దేవాలయాలను దర్శించుకున్న భక్తులు



వేంకటేశ్వర, కాలభైరవ దేవాలయాలను దర్శించుకున్న భక్తులు

**సదాశివపేట, జనవరి 21, ప్రభాతవార్త:**
మండలంలోని ఆరూర్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర, కాలభైరవ దేవాలయాలలో శని అమావాస్యను పురస్కరించుకొని కాలభైరవుని శనీశ్వర స్వామి ఆశీస్సులు పొందుటకై శనివారం శ్రీ వేంకటేశ్వర, కాలభైరవ దేవాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, ఆరూర్ ఎంపిటిసి లలిత, మాజీ ఎంపిటిసి శివకుమార్, సంగారెడ్డి జిల్లా లింగాయత్ సమాజ్ ప్రధాన కార్యదర్శి అనిమిశెట్టి జయప్రకాష్, ఉప సర్పంచ్ ప్రసాద్‌గౌడ్, డాక్టర్ సాయి చంద్ర, జైపాల్, బాల్‌శెట్టి, రవికుమార్, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులందరికి ఆలయ కమిటి తరపున ధన్యవాదాలు తెలిపారు.

## పది ప్రత్యేక తరగతులను పరిశీలించిన మండల విద్యాధికారి

**సదాశివపేట, జనవరి 21, ప్రభాతవార్త:**
సదాశివపేట మండలంలోని ఆరూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను శనివారం మండల విద్యాధికారి అంజయ్య అకస్మీకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 8.30నుండి 9.30 వరకు సాయంత్రం 4.30నుండి 5.30వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. 100శాతం విద్యార్థులు హాజరైయ్యేటట్లు ఉపాధ్యాయులు, ప్రధానోపాద్యాయులు చూడాలని సూచించారు. ఎవరైన విద్యార్థులు ప్రత్యేక తరగతులకు రానట్లైతే వారి ఇంటికి వెళ్ళి వచ్చే విధంగా చూడాలన్నారు. ఆరూర్ పాఠశాలలో 25మంది విద్యార్థులకు 25మంది విద్యార్థులు హాజరైయ్యారని, విద్యార్థులకు స్నాక్స్‌ను అందిస్తున్నామన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో మనఊరు మనబడి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు రాజేష్‌కుమార్, సురేఖ, సిఆర్‌పిలు రాజేశ్వర్, మల్లేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మండల విద్యాధికారి అంజయ్య

## మల్లన్న క్షేత్రం ముస్తాబు

**కొమురవెల్లి, జనవరి 21, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఉత్స వాలకు ముస్తాబైంది. భక్తుల కొంగు బంగారంగా కొమురవెల్లి శ్రీ మల్లికార్జున అలయం విరాజిల్లుతుంది. అచార సంప్రదాయాల ప్రకారం సంక్రాంతి పర్వదినం పూర్తి అయిన తర్వాత వచ్చే మొదటి అదివారంతో స్వామి వారి ఉత్స వాలు ప్రారంభం అవుతాయి. ఈనెల 22న నిర్వహించే పట్నం వారంతో ఉత్స వాలు ప్రారంభం కానుండడంతో బ్రహ్మోత్స వాల సమయంలో 9 అదివారాలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలి రానున్నారు. భక్తులకు ఇబ్బందులు పడకుండా స్వామి వారిని దర్శిం చుకునేందుకు అలయ వర్గాలు ఈ యేడు ప్రత్యేకంగా క్యూలైన్లు నీటి సౌకర్యం తది తర ఏర్పాట్లు పూర్తి చేశారు. హైదారాబాద్‌కు చెందిన భక్తులు మల్లన్న పేరిట నట్టీ దీక్షలను 41 రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించి పట్నం వారం స్వామి వారిని దర్శించుకున్న అనంతరం దీక్షలను విరమించనున్నారు. స్వామి వారిని దర్శిం చుకోవడంతో పాటు స్వామి వారితో పాటు పట్నం వేసి గుట్టపై ఉన్న ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించనున్నారు. ఈనెల 23న స్వామి వారి కళ్యాణ వేదిక వద్ద అత్యంత వైభవంగా పెద్దపట్నం, అగ్నిగుండాల కార్యక్రమాన్ని అలయ వర్గాలు నిర్వహించను న్నారు. అలయ సంప్రదాయం మేరకు హైదారాబాద్ ఒగ్గు పూజారుల అధ్వర్యంలో అలయవర్గాల పర్యవేక్షణలో నిర్వహించనున్నారు. పట్నం వారాకి తరలివచ్చిన భక్తులు పెద్దపట్నం, అగ్నిగుండం కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించు కున్న అనంతరం కొండపోచమ్మ, నల్లపోచమ్మ అలయాల వద్దకు వెళ్లి అక్కడ బోనాలు



స్వామి వారికి బండారి తీసుకెళ్తున్న భక్తులు

సమర్పించి మొక్కులు చెల్లించుకుంటాని అలయ ఈవో బాలాజీ, చైర్మన్ గీస భిక్షపతి తెలిపారు.

### పటిష్టమైన బందోబస్తు : సీపీ శ్వేత

మొదటి వారం పట్నం వారం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సీపీ శ్వేత తెలిపారు. బందోబస్తును 2 సెక్టార్లుగా విభజించడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాలతో అలయ పరిసరా ప్రాంతాలల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 273 మంది పోలీసు అధికారులు, సిబ్బంది 180 మంది ఎన్‌సీసీ విద్యార్థులో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అమె వివరించారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలిస్తున్న అధికారులు

## కంటి వెలుగు పథకం ఓ వరం

**-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్, ఎంపీడీవో గణేష్‌రెడ్డి**

**కొల్చారం, జనవరి21 ప్రభాతవార్త:** దృష్టి లోపం ఉన్నవారికి కంటి వెలుగు పథకం ఓ వరం లాంటిదని, ప్రజలు స్వచ్ఛందంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్, ఎంపీడీవో గణేష్‌రెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని దేవుని వెంకటాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండవ విడత ఉచిత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ఐకేపీ ఏపీడీ భీమయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో ఎన్రోల్‌మెంట్‌తో పాటు వైద్య సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వైద్యాధికారి రమేష్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమానికి గత మూడు రోజుల నుండి ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందని, ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంపీవో కృష్ణవేణి, గ్రామ సర్పంచి నెల్లి కిష్టయ్య, వైద్య సిబ్బంది సంగీత, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## భగళాముఖి దేవాలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు



ఉపాసకులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**శివ్వంపేట, జనవరి21 ప్రభాతవార్త:**
మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో నెలకొల్పబడుతున్న అత్యంత శక్తిపీఠంగా పేరుగాంచిన శ్రీ భగళాముఖి దేవాలయంలో శక్తిపీఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఉదయం నుండి ప్రారంభమైన పూజా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలతో పాటు హోమం కూడా నిర్వహించడం జరిగింది. ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ భగళాముఖి దేవాలయానికి ప్రముఖులతో పాటు ప్రజాప్రతినిధులు, భక్తుల తాకిడి బాగా పెరిగిందనే చెప్పవచ్చు. శనివారం జరిగిన అమావాస్య ప్రత్యేక పూజల్లో తెలంగాణ ప్రభుత్వ మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ చెన్నారెడ్డి దంపతులు, రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త కొంపల్లి వాస్తవ్యులు బోళ్ల నర్సి ంగరావు, సీనియర్ నాయకులు పబ్బా రమేష్‌గుప్త, కాజిపల్లి మాజీ సర్పంచి ఆకుల నవీన్ దంపతులు, ఎస్ఐ కొందండపురం మదన్‌గౌడ్, పత్రాల దేవేందర్‌గౌడ్, సూర్యకుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శక్తిపీఠాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్న అతిథులందరికీ త్వరలో జరిగే అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికలను ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ దంపతులు అందజేయడం జరిగింది.

## బంగారమ్మ ఆలయానికి భారీ విరాళం అందజేత

**శివ్వంపేట, జనవరి21 ప్రభాతవార్త:**
శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ బంగారమ్మ దేవాలయం నిర్మాణానికి గాను రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగొని శివకుమార్‌గౌడ్ తన తల్లిదండ్రులు స్వర్గీయ అంజమ్మ, లింగగౌడ్ జ్ఞాపకార్థం ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్ వై. రమణాగౌడ్ ద్వారా మొదటగా ప్రకటించిన విధంగానే అమ్మవారి దేవాలయానికి 5 లక్షల రూపాయలు విరాళంగా సర్పంచి అనూష అశోక్‌గౌడ్ ద్వారా పాలక మండలికి అందజేసినట్లు హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఈ నెల 22, 23వ తేదీల్లో జరిగే విగ్రహ ప్రతిష్టలకు శివకుమార్‌గౌడ్, రమాదేవి దంపతులు హాజరుకానున్నారు. ఈ మహోత్స వాలకు హాజరయ్యే భక్తులందరికీ శివకుమార్‌గౌడ్, రమాదేవి దంపతులు అన్నదాన వితరణ ఏర్పాటు చేయనున్నారు. బంగారమ్మ దేవాలయంలో జరిగే ఈ మహోత్స వాలకు గ్రామ పంచాయితీ పాలకవర్గం అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నారు.

## మాఘ స్నానాలతో కిటకిటలాడిన మంజీరా పరివాహక ప్రాంతం



మంజీరాలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

**కొల్చారం, జనవరి21 ప్రభాతవార్త:**
పవిత్ర మాఘ అమావాస్యను పురస్కరించుకొని కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తా గ్రామ శివారులోని ఏడుపాయలకు వెళ్లే టేకులగడ్డ ప్రాంతం శనివారం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ఘనపూర్ ఆనకట్టతో పాటు మంజీరా నదిలో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. టీ జంక్షన్ వద్ద, టేకులగడ్డ ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే భక్తుల సౌకర్యార్థం టీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో టీ జంక్షన్ నుండి ఏడుపాయల దేవస్థానం వరకు బస్సు సౌకర్యాన్ని కల్పించారు. మాఘ అమావాస్య పురస్కరించుకొని కొల్చారం ఎంపీడీవో గణేష్‌రెడ్డి, మండల వైద్యాధికారి రమేష్ నాయక్‌లు ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పురోహితులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## నిమ్స్‌బోరో ఫామ్ ల్యాండ్ అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

**కంగ్టి, జనవరి21 ప్రభాతవార్త:**
నిమ్స్‌బోరో ఫామ్ ల్యాండ్ అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని, మోసాలకు పాల్పడుతున్న నిమ్స్‌బోరో ఫామ్ ల్యాండ్ యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ శుక్రవారం డిమాండ్ చేశారు. కంగ్టి మండల పరిధిలోని బోర్గి, చాప్ట(బి), చాప్ట, చౌకన్‌పల్లి గ్రామాలలో గతంలో ఎంపీ బీబీ పాటిల్ అనుచరులు అక్రమంగా రైతుల నుండి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వాటిని రద్దు చేయాలని రైతులు పెద్దఎత్తున ఆందోళన చేయడం జరిగిందన్నారు. సుమారు 400 ఎకరాల పట్టా భూముల్లో ప్రస్తుతం రైతులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, రైతులు పొజిషన్‌లో ఉన్నారని, కానీ ఆ భూములను కొందరు అధికారులతో కుమ్మక్కై ఎంపీ అనుచరుల నుండి రైతుల భూములను మోసం చేసి నిమ్స్‌బోరో ఫామ్ ల్యాండ్ యాజమాన్యం రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారన్నారు. రైతుల భూములు రైతులకే దక్కాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నారాయణఖేడ్ ఏరియా కమిటీ కన్వీనర్ చిరంజీవి, నారాయణఖేడ్ నియోజకవర్గ బీఎస్పీ ఇంచార్జి భీమన్న, అంబేద్కర్ సంఘం నాయకులు సంతోష్, కేవీపీఎస్ మండల అధ్యక్షులు రాహుల్, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కళ్యాణలక్ష్మీ : ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**వెల్దుర్తి, జనవరి21 ప్రభాతవార్త :** పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆర్థిక భరోసా కోసమే కళ్యాణలక్ష్మీ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన మాసాయిపేటలోని రైతువేదికలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాసాయిపేట, అచ్చంపేట గ్రామాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు కష్టాలను గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి ఆర్థిక భరోసా అందించడానికి కళ్యాణలక్ష్మీ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతుభీమా లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మార్చి దేశంలో విప్లవాత్మక మార్పుల కోసం కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనులు చేపట్టాలని, అందుకు కావాల్సి న నిధులను మంజూరు చేస్తామన్నారు. అనంతరం లింగారెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన స్ట్రీట్‌లైట్లను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, తహశీల్దార్ మాలతి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, మాసాయిపేట సర్పంచి మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్, ఆర్ఐ దన్‌సింగ్, పలువురు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార సముదాయాల్లో సిసి కెమెరాలు బిగించుకోవాలి

**-పట్టణ వ్యాపారులకు డిఎస్‌పి రవీంద్రరెడ్డి సూచన**



వ్యాపారులకు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తున్న డిఎస్‌పి సూచిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి టౌన్, జనవరి 21, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని వ్యాపార సముదాయాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సంగారెడ్డి డిఎస్‌పి రవీంద్రరెడ్డి సూచించారు. శనివారం పట్టణంలోని పట్టణ పోలీసు ఠాణాలో పట్టణంలోని ఆయా వ్యాపారులతో ప్రత్యేంగా ఏర్పాటు చేసిన సమావేశానికి డిఎస్‌పి ముఖ్య అతిథిగా హాజరై వ్యాపారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలను వివరించారు. సిసి కెమెరాలతో నేరాలు తగ్గడం తథ్యమని, వ్యాపారులు సైతం రాత్రిళ్లు తమ ఇండ్లలో కంటి నిండా నిద్రపోవచ్చని సూచించారు. తమ తమ వ్యాపార దుకాణాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాలను తమ వ్యాపార దుకాణాల్లో బిగించుకోవాలని, ఏర్పాటు చేసుకోకుంటే సిసి నోటీసులు జారీ చేస్తారని హెచ్చరించారు.

### ఫ్లిప్‌కార్ట్ హూల్‌సేల్ చిన్న రిటైలర్ల కోసం రిపబ్లిక్ డేస్పెషల్

ఫ్లిప్ కార్ట్ హూల్ సేల్ భారతదేశం స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బీ మార్కెట్ ప్లేస్ దాని బీ2బీ సభ్యుల కోసం రిపబ్లిక్ డే స్పెషల్ ను ప్రారంభించింది. మునాఫేకి పరేడ్ అనే థీమ్‌తో ఆఫర్ వ్యవధిలో ఉత్పత్తుల ఎంపికపై మునుపెన్నడూ చూడని డీల్స్‌తో దాని సభ్యుల లాభాలు పొదుపులను పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా ఫ్లిప్ కార్ట్ హూల్ సేల్ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్ ఎన్ మాట్లాడుతూ తాము 74వ గణతంత్ర దినోత్స వం కోసం సన్నద్ధమ వున్నందున తమ సభ్యుల కోసం మునాఫే కి పరేడ్ థీమ్తోఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడం తమకు ఆనందంగా ఉందన్నారు.



స్వామి వారిని దర్శించుకోవడానికి తరలివచ్చిన భక్తులు

## భక్తజన సంద్రమైన సింగరాయ జాతర

**- మార్మోగిన సింగరయ్య నామస్మరణ**
**- వనభోజనాలు సెలయేరులో పవిత్ర స్నానాలు**

**కోహెడ, జనవరి 21, ప్రభాతవార్త:** మండలంలోని తంగళ్ళపల్లి, కూరెళ్ల గుండారెడ్డిపల్లి, బస్వాపూర్ గ్రామాల శివారు ప్రాంతం సింగరాయ కొండలో కొలువైన లక్ష్మీ నరసింహ స్వామి జాతర(సింగరాయ జాతర) శనివారం భక్త జన సంద్రమైంది. ప్రతి యేటా మాఘ బహుళ అమావాస్య రోజు జరిగే జాతర అత్యంత వైభవోపేతంగా ప్రశాంతంగా జరిగింది. భక్తులు చుట్టు పక్క గ్రామాల నుంచే కాక ఇతర జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కిలోమీటర్లమేర కాలినడకన ప్రకృతి సిద్ధమైన తూర్పు నుంచి పశ్చిమానికి ప్రవహించే మోయతుమ్మెద నది గుండాల ప్రవాహంలో పవిత్ర స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. స్వామి వారి గుహలో భక్తులు పెద్ద సంఖ్యలో క్యూలో దాదాపు గంట కొద్ది వేచి ఉండి స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రజాప్రతినిధులు ఎంపిపి కుక్కల కీర్తిసురేష్‌లు స్వామి వారిని దరి ్శంచుకొని ప్రత్యేక పూజలు చేశారు. సిద్దిపేట డీసీపీ అడ్మిన్ మహేందర్ స్వామి వారిని దర్శించుకోని పూజలు చేసి బందోబస్తు పరిస్థితులను పర్యవేక్షించారు. అలాగే ఇంచార్జీ తహశీల్దార్ జావేద్ మహ్మద్, డిప్యూటి తహశీల్దార్ బండి రమేష్‌బాబు సిబ్బందితో జాతరలో పర్యవేక్షించారు. హుస్నాబాద్ ఏసీపీ సతీష్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ సీఐ ఎర్రోల్ల కిరణ్, కోహెడ్ ఎస్ఐ నరేందర్‌రెడ్డి బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు స్వామివారిని దర్శించుకున్నారు. కూరెళ్ల గ్రామ సర్పంచ్ గాజుల రమేష్ తంగళ్లపల్లి సర్పంచ్ పాము నాగేశ్వరీ శ్రీకాంత్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు దారిపొడవునా ప్రకృతి అందాలు, జంతువులు, పక్షుల కిలకిలరావాలు మధ్య రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడుపుతూ భక్తులు ఆటోలో చిన్న చిన్న వాహనాలతో సాయంత్రం తిరుగు ప్రయాణం అయ్యారు.

## పుల్లూరు బండ జాతరకు తరలివచ్చిన భక్తజనం

**సిద్దిపేట రూరల్, జనవరి 21, ప్రభాతవార్త :** సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరులోని సుప్రసిద్ద క్షేత్రం స్వయంభూ లక్ష్మీ నృసింహస్వామి బండ జాతర ఉత్స వాలు శనివారం ఘనంగా ప్రారంభమైనాయి. మాఘ అమస్య జాతరలో భాగంగా మొదటి రోజు భక్తులు గుండంలో పవిత్ర స్నానాలు చేసి స్వామిని దర్శించుకుంటారు. పుల్లూరు బండ జాతర సందర్భంగా భక్తులు స్వామి వారిని దర్శి ంచుకోవడానికి వేలా సంఖ్యలో తరలిరావడంతో అలయ పరిసరా ప్రాంతాలు కిటకిటలాడాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుంగా అలయ అర్చకులు, జాతర నిర్వాహకులు పటిష్టమైన ఏర్పా ట్లు చేశారు. పుల్లూరు బండ జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛ నీయ స ంఘటనలు జగరకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సదాశివపేట, జనవరి 21, ప్రభాతవార్త:**
సదాశివపేట పట్టణ ప్రింట్ మీడియా అసోసియేషన్ 2023 నూతన సంవత్స ర క్యాలండర్‌ను సంగారెడ్డి నియోజకవర్గ బిజెపి ఇంచార్జి రాజేశ్వర్‌రావుదేశ్‌పాండే బిజెపి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పట్టణ ప్రింట్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశంగౌడ్, ఉపాధ్యక్షులు బషీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి నాయికోటి విశ్వనాథ్, సహయ కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి గణేష్, కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, శేఖర్, మన్సూర్ అహ్మద్, ఉమర్ షారుఖ్, దేశెట్టి మల్లేశం, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న మెదక్‌లో రౌండ్ టేబుల్ సమావేశం

**వెల్దుర్తి, జనవరి21 ప్రభాతవార్త:** ఈ నెల 23వ తేదీన మెదక్ పట్టణంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మాసాయిపేట యాదగిరి మాదిగ, చెట్లపల్లి యాదగిరి మాదిగలు మాట్లాడుతూ రాష్ట్రంలో అనాథల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ అనాథ పిల్లలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం విస్మరిచింద న్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అనాథల హక్కులను నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనాథ బాలల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వ ర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పరశరాములు మాదిగ, పోడేటి శేఖర్ మాదిగ, సత్యనారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రికి ఆహ్వానం

**ములుగు, జనవరి 21 (ప్రభాతవార్త):** వంటిమామిడి వ్యవసాయ కూరగాయల మార్కెట్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్స వానికి రావాలని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్‌లు కమిటీ సభ్యులతో కలిసి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును ఆహ్వానిం చారు. మూడోసారి మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా నియమిస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం హైద్రాబాద్‌లోని మంత్రి హరీష్‌రావును తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్స వానికి ఆహ్వానించినట్లు అధ్యక్షుడు జహంగీర్ తెలిపారు. ఆయన వెంట వర్గల్ పిఎసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కోదూరు భూపాల్‌రెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు జుబేర్, డైరెక్టర్లు ఉన్నారు.



మంత్రి హరీష్‌రావుకు పుష్పగుచ్చం అందజేస్తున్న జహంగీర్


కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట
### ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 21 ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వివిధ రకాల ధాన్యాన్ని అమ్ముకునేందుకు మన ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ మార్కెట్ కేంద్రాలు ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం జూకల్ శివారులో గల వ్యవసాయ మార్కెట్‌లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కందులు ఏ గ్రేడ్‌కు ధర క్వింటాలుకు రూ.6600 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్ యార్డుల్లోనే అమ్ముకోవాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్‌న కమిటీ చైర్మన్ సువర్ణశెట్కార్, వైస్ చైర్మన్ విజయ్ బుజ్జీ,ఖేడ్ మండల జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీబాయి రవీంద ర్‌నాయక్, ఎ.ఎంసీ డైరెక్టర్లు నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్‌రెడ్డి, కల్హేర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మజీద్, స్వప్న అభిషేక్ శెట్కార్, బిఆర్ఎస్ నాయకులు సత్యం సేట్ పాల్గొన్నారు.

### ఖేడ్‌లో ఓపెన్ జీమ్ ప్రారంభం

నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో గల ఆక్సిజన్ పార్కులో రూ.13 లక్షల ఖర్చుతో నిర్మించిన ఓపేన్ జీమ్ కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈజీమ్ కేంద్రాన్ని ఖేడ్ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ రుబినాబేగం నజీబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్లు మజీద్, స్వప్న అభిషేక్ శెట్కార్, ఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్, కొమ్ము శేఖర్, మాజీ ఎంపీటీసీ ముజమ్మిల్, జిల్లా నాయకులు పవన్‌పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్టు వద్ద భక్తుల మాఘ స్నానాలు

**పుల్కల్, జనవరి 21, ప్రభాతవార్త:** మండలంలోని సింగూరు ప్రాజెక్టు వద్ద మాఘ మాసం అమావాస్యను పురష్కరించుకుని మాఘ స్నానాలు ఆచరించారు. ప్రాజెక్టు వద్దకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని సింగూరు ప్రాజెక్టు వద్ద స్నానాలు ఆచరించారు. ప్రజెట్టు పరిసరాల్లో వంటావార్పు చేసుకుని భోజనాలు ఆచరించి సాయంత్రం తమ తమ ఇండ్లకు చేరుకున్నారు. ఇదిలా ఉండగా చౌటకూరు మండల కేంద్రంలోని ఏటిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి మండలంలోని శివంపేట, వెండికోలు, లింగంపల్లి, గంగులూరు, తాడిదన్పల్లి తదితర గ్రామాల్లో భక్తులు మాఘ అమావాస్యను ఘనంగా జరుపుకున్నారు.

## మైనార్టీ బాలుర బాలికల గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణఖేడ్, జనవరి 21 ప్రభాతవార్త:** పట్టణంలోని మైనార్టీ బాలుర బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్, మరియు ఐదవ తరగతిలో చదువుకునేందుకు వచ్చే విద్యా సంవత్సరానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఖేడ్ మైనార్టీ ప్రిన్సిపాళ్ల మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఎం.మంజుల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులు చదువుకునేందుకు మైనార్టీ గురుకులంలో ఇంగ్లీష్ మిడియంలో శిక్షణ పూర్తి చేసిన ఉపాధ్యాయులతో చక్కని విద్యను అందిస్తుందన్నారు. విద్యార్థులకు సంవత్సరానికి రెండు జతల బట్టలు, కాస్మోటిక్, మంచి భోజనం, ఉన్నత చదువుల కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం సంవత్సరానికి ఒక్క విద్యార్థికి రూ.1లక్ష పై చిలుకు ఖర్చు చేస్తుందని ప్రిన్సిపాళ్ల అన్నా రు. ప్రభుత్వం విద్యార్థుల కోసం 5వ తరగతిలో మొత్తం 80 ఖాళీలు బాలుర, బాలికలకు ఉంటాయని అన్నారు. కాగా ఇంటర్మీడియట్‌లో మొదటి సంవత్సరం ఎంఈసీ, సీఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయని అన్నారు. బాలికలకు ఎంపీసీ, బైపీసీ గ్రూపులు ఉంటాయని అన్నారు. ఈ ప్రాంతంలోని విద్యార్థులు ఈనెల 31తేదిలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. నేటి నుంచి విద్యార్థులు ఆఫ్ లైన్లో కూడా పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని వారు సూచించారు. మిగతా వివరాలకు సెల్. 9440054943,9948092055, 799505763ల కు సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డబ్బా దుకాణాలు దగ్ధం : రూ10 లక్షల ఆస్థి నష్టం


కాలిపోయి భూడిదయిన డబ్బా దుకాణాలు

**నర్సాపూర్, జనవరి 21.ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలో ఆర్టీసి బస్టాండ్ పక్కన గల దుకాణ సముదాయాల్లో శుక్రవారం రాత్రి 11 గంటలకు ప్రమాద వశాత్తున అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో మూడు డబ్బా దుకాణాలు పూర్తిగా ధగ్గం కాగా సుమారు 10 లక్షల ఆస్థి నష్టం కల్గిందని బాధితులు తెలిపారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన రాములు, బోగ శంకర్ లు వ్యవసాయ బోర్‌మోటార్ వైండింగ్ దుకాణం, మంగళి నరేశ్ కుచెందిన మంగళి దుకాణం, ప్రేమ్ నారాయణ కు చెందిన పండ్ల దుకాణాలు ప్రమాదవశాత్తున నిప్పంటుకొని పూర్తిగ కాలి భూడిదయ్యాయని తెలిపారు.ఈ మేరకు ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ ఇంజన్ కు సమాచారం అందించగా అది వచ్చేలోపే పూర్తిగా 3 దుకాణాలు ధగ్గమయినట్లు తెలిపారు. అయితే సకాలంలో ఫైర్ ఇంజన్ రాకపోయినట్లైతే మరిన్ని దుకాణాలు ధగ్గమయ్యేవని స్థానికులు తెలిపారు. కాగా ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో ఈ డబ్బా దుకాణాల వెనక బాగంలో చెత్త చెదారం ఉండటం వల్ల ఆ చెత్తకు నిప్పింటుకొని ఈ దుకాణాలకు మంటలు వ్యాపించి కాలిపోయి ఉండవచ్చని బాధితులతో పాటు పలువురు అబిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ అగ్ని ్రమాదంలో మూడు దుకాణాల్లో కలిపి సుమారు 10 లక్షల ఆస్థి నష్టం కల్గిందని బాధితులు తెలిపారు. ప్రతినిత్యం చిరు వ్యాపారం చేసకుంటు జీవనం కొనసాగిస్తున్న తమకు ఈ అగ్ని ప్రమాదం వల్ల పూర్తిగా నష్టం కలిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదంలో నష్ట పోయిన తమను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధితులు రాములు, బోగ శంకర్, ప్రేమ్ నారాయణ లు కోరుతున్నారు

## మిత్రునికి మిత్రుల చేయూత

**జగదేవ్‌పూర్, జనవరి 21 (ప్రభాతవార్త):**
అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రునికి తోటి మిత్రులు చేయూతగా నిలిచారు. జగదేవ్‌పూర్ మండలం రాయవరం గ్రామానికి చెందిన గుల్లపల్లి శేఖర్ అనే యువకుడు రెండు కిడ్నీలు ఫెయిల్ కాగా కొన్ని నెలలుగా ఇబ్బందులు పడుతున్నాడు. శేఖర్‌తో పాటు పదవ తరగతి చదువుకున్న మిత్రులు ఈ విషయం తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం తల కొంత పోగుచేసి రూ.75వేల నగదును శేఖర్‌కు అందించారు. స్నేహితునికి అండగా నిలిచిన మిత్రులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిటివెంకటాపూర్ ఉపసర్పంచ్ వెంకట్‌గౌడ్, శ్రీధర్, శ్రీనివాస్, వెంకటేశం, రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరుడి ఆశీస్సులతో
# దేశంలో ప్రజలు సుభిక్షంగా అండాలి
### మెదక్ ఎంపి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక( అక్బర్‌పేట భూంపల్లి), జనవరి 21, ప్రభాతవార్త:** కూడవెల్లి రామలింగేశ్వరుడి ఆశిస్సులతో బిఆర్ఎస్ పార్టీ, సిఎం కేసిఆర్, దేశంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు మెదక్ ఎంపి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి నిర్వహించారు. అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని రామేశ్వరంపల్లి గ్రామంలో వేలసిన ప్రసిద్ద పుణ్య క్షేత్రం దక్షిణ కాశీ కూడ వెల్లి శ్రీ రామలింగేశ్వర ఆలయంలో మెదక్ ఎంపి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రబాకర్ రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి అనుగ్రహంతో దుబ్బాక నియోజకవర్గంలో వర్షాలు సమృద్దిగా పడి, పాడి పంటలు వృద్ది చెందాలని స్వామిని వేడుకున్నారన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ తెలంగాణలో అన్ని కులాలు, మతాల దేవాలయాలను అభివృద్ది చేశారని, కూడవెల్లి రామలింగేశ్వర ఆలయ అభివృద్దికి కూడా రాష్ట్రం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆలయాలను అభివృద్ది చేయడంలో కేసిఆర్ అంత గొప్ప నాయకుడు దేశంలోనే లేడన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పూజరి చంద్రం, ఆలయ కమిటీ సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్, ఎల్కపల్లి స్వామి, పాతూరి తిరుపతి, ముక్క శ్రీనివాస్, సంఘం దుర్గయ్య, కొండ్ర సుగుణ, ఆలయ అధికారి విశ్వనాథశర్మ, అర్చకులు సాంకేత్ శర్మ, జంగం రాజు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు

అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని రామేశ్వరంపల్లి గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాన్ని మాఘమ అమవస్య పర్వధినానా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పూదరి చంద్రం, ఆలయ కమిటీ సభ్యులు గొల్లపల్లి శ్రీనివాస్, ఎల్కపల్లి స్వామి, పాతూరి తిరుపతి, ముక్క శ్రీనివాస్, సంఘం దుర్గయ్య, కొండ్ర సుగుణ, ఆలయ అధికారి విశ్వనాథశర్మ, అర్చకులు సాంకేత్ శర్మ, జంగం రాజు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.


రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి


సంగమేశ్వర మందిరంలో సతిసమేతంగా పూజలు చేస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి దృశ్యం

## బరంచ సంగమేశ్వరుడిని దర్శించుకున్న సంజీవరెడ్డి

**మనూర్, జనవరి 21, ప్రభాతవార్త:** మాఘ అమవాస్యను పురష్కరించుకుని శనివారం టిపిసిసి ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డి, మాజీ డిసిసి ప్రధాన కార్యదర్శి పి సుధాకర్‌రెడ్డిలు మండలంలోని బోరంగ గ్రామంలో నిత్యపూజలందుకుంటున్న సంగమేశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో గ్రామానికి చెందిన బ్లాక కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి తన కుఉటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన కాంగ్రెసన ప్రముఖులను ఆలయ కమిటి బాధ్యులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్‌రెడ్డి, సంజీవరెడ్డి, కిషన్ నాయక్, సంగ్రామ్, జైపాల్‌రెడ్డి, బిరాజు, సాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## పంచలింగేశ్వర ఆలయంలో సాగర్ శెట్కార్ పూజలు


పంచలింగేశ్వరస్వామిని దర్శించుకుంటున్న కాంగ్రెస్ యువ నేత సాగర్ శెట్కార్

**మనూర్, జనవరి 21, ప్రభాతవార్త:** మాస శివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని కాంగ్రెస్ యువ నాయకులు సాగర్ శెట్వార్, టిపిసిసి ఉపాధ్యక్షులు పట్లోళ్ల సంజీవరెడ్డిలు వేరు వేరుగా మండలంలోని బాదర్గామలో కొలువున్న పంచలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో కాంగ్రెస్ యువ నాయకులు దత్తు నిర్వహించిన అభిషేక పూజా కార్యక్రమంలో పాల్గొని వారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవచారి, పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్, ఎంపిటిసి సభ్యులు సిద్దారెడ్డి, నాయకులు లింగప్పపాటిల్, రాజు బిరేదార్, నర్సింలు, ఉమాకాంత్, మహేష్, సంగమేష్, వీరన్న, కుశప్ప, అశోక్ పాటిల్, జైరాజ్, మల్లికార్జున్‌పాటిల్, సంగుపాటిల్, ఖలేదు, సత్తన్న పాల్గొన్నారు.

## మనూర్‌లో మన ఊరు మన డాక్టర్


చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ గిరిజ శెట్కార్

**మనూర్, జనవరి 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో శనివారం మన ఊరు మన డాక్టర కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ సౌజన్యంతో శివచంద్రా శెట్కార్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టర్ గిరిజ శెట్కార్ చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందచేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి, మనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌పాటిల్, నాయకులు మల్లికార్జున్ పాటిల్ తదితరులు శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ గిరిజ శెట్కార్‌ను శాలువాలతో సత్కరించి అభినందించారు. కాంగ్రెస్ యువ నాయకులు సాగర్ శెట్కార్, టిపిసిసి సభ్యులు శంకరయ్యస్వామి, ఎంపిటిసి సభ్యులు సిద్దారెడ్డి, మాజీ సర్పంచ్ బోరంచ నారాయణ, నాయకులు పోతుల మైపాల్‌రెడ్డి, సురేష్ సేట్, ఖలీద్, పండరినాథ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల కాపరుల సహకార సంఘం కార్యవర్గం ఎన్నిక

**హత్నూర జనవరి 21, ప్రభాతవార్త:** హత్నూర మండలం, హత్నూర,నవాబుపేట గొర్ల కాపరుల సహకార సంఘం నూతన కార్యావర్గంను ఎన్నుకున్నారు.శనివారం హత్నూరలో జరిగిన సమావేశంలో కార్యావర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కడాల సావిత్రి నర్సింలు, ఉపాధ్యాక్షులు బడంపేట మల్లేశం, కార్యదర్శిగా రంగంపేట జనార్ధన్, డైరెక్టర్లుగా గొల్ల లక్ష్మయ్య, కూర్మ బాలరాజు, జక్కుల దేవమ్మ, కె.శ్రీశైలంలు ఎన్నికయ్యారు.కార్యాక్రమంలో నవాబుపేట సర్పంచ్ మల్లేశం, సంఘం నాయకులు డి.కిష్టయ్యలు పాల్గొన్నారు.

## యువకులకు ఆర్థిక సాయం అందజేత

**గుమ్మడిదల, జనవరి 21, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించుచున్నారు. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే తనయుడు విక్రమ్‌రెడ్డి ద్వారా తక్షణమే టోర్నమెంట్ నిర్వహణ కొరకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందించడం రిగింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో యువకులకు, విద్యార్థులకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగింది. క్రీడాలతో మానసిక ఉల్లాసం, తో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతోమేలు జరుగుతుందని శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి యువకులకు క్రీడలతో ప్రోత్సాహం అందించడానికి ఆర్థిక సహాయం చేయడానికి ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది. నల్లవల్లి గ్రామ సర్పంచ్ దోమదుగు శంకర్, ఉపసర్పంచ్ కొరివి శంకర్, వార్డు సభ్యుడు సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఫయాజ్ షరీఫ్, వార్డు మెంబర్ రామా గౌడ్, టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు కానోజి రాము, మహేష్ పాల్గొన్నారు.


జలహనుమాన్ ఆలయంలోశ్రీజలాంజనేయస్వామి పూజల్లో పాల్గొన్న భక్తులు

## జల హనుమాన్ ఆలయంలో పూజలు, అన్నదానం

**నర్సాపూర్, జనవరి 21 ప్రభాతవార్త:**
నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో మాఘమాస అమవాస్య శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాం జనేయస్వామికి జలాబిషేకం,పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కిషోర బాలికలు రక్తహీనతను అధిగమించడానికి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి
### నర్సాపూర్ సిడిపిఓ హేమాబార్గవి


అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ హేమాబార్గవి

**నర్సాపూర్, జనవరి 21, ప్రభాతవార్త:.**
కిషోర బాలికలు రక్తహీనతను అధిగమించడానికి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని నర్సాపూర్ సిడిపిఓ హేమాబార్గవి సూచించారు.శనివారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,తెలంగాణ మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి మరియు ఆరెస్ ఎన్‌జీఓ ల అధ్వర్యంలో మండల పరిధిలోని ఆవంచ, చిన్నచింతకుంట,చిప్పల్‌తుర్తి గ్రామాల్లో ప్రజలకు, పిల్లలకు బాలల హక్కుల పై,లింగ వివక్షత, బాల్య వివాహాలు, సేఫ్ టచ్ ,అన్ సేఫ్ టచ్ ల పైన ఫిలీమ్ షో ద్వార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ సిడిపిఓ హేమాబార్గవి పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈసందర్బంగా సిడిపిఓ హేమాబార్గవి మాట్లాడుతూ ప్రజలు బాల్య వివాహాల గురించి ,లింగ వివక్షత, బాలల హక్కుల గురించి ఈ పిలీమ్ షో ద్వార చూశారని తెలిపారు. ఈ షో ద్వార మీరు తెలు సుకున్న విషయాలను తప్పక పాటించాలని సూచించారు. అంతేగాక కిషోర బాలి కల్లో ప్రస్తుతం రక్త హీనత తో బాదపడుతున్నారని తెలిపారు. ఈ రక్త హీనతను అధిగమించాలంటే కిషోర బాలికలు మంచి పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలన్న తదితర విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిడిపిఓ హేమాబార్గవి తో పాటు అరెస్ ఎన్‌జిఓ ప్రతినిధి సునీత, చిప్పల్‌తుర్తి గ్రామ సర్పంచ్ శ్యామల లక్ష్మణ్‌గౌడ్,సూపర్ వైజర్ లు సరళకుమారి. సంతోషి మాతా, పోషణ అబియాన్ నర్సాపూర్ ప్రాజెక్ట్ కోఆర్డి నేటర్ బేతయ్య, చిన్నచింతకంట గ్రామ సర్పంచ్ బుర్ర సురేశ్‌గౌడ్,ఆవంచ గ్రామ సర్పంచ్ కరుణాకర్, వార్డు సభ్యులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన జడ్పీ చైర్మన్
### -సౌకర్యాల ఏర్పాట్లపై రోగులతో ఆరా


గొంగులూర్ తండా కంటి వెలుగు శిబిరంలో వృద్ధురాలికి కంటి అద్దాలు అందిస్తున్న జడ్పీ చైర్మన్ దృశ్యం

**పుల్కల్, జనవరి 21, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న రెండవ విడత కంటి వెలుగు శిబిరాల్లో రోగులకు తగు సౌకర్యాలు కల్పించి ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి సూచించారు. మండలంలోని గొంగులూరు తండా, అక్షనపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న శిబిరాలను జడ్పీ చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్బంగా మంజుశ్రీ జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాలను కండ్లతో ఇబ్బందులు పడుతున్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో పుల్కల్ ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిడిఓ మధులత, పుల్కల్ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస చారి, పిఎసిఎస్ డైరెక్టర్ మహేష్‌బాబు, వైద్యాధికారి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### అబుదాబీ నైట్ రైడర్స్‌తో ఖిలాడీక్స్ ఒప్పందం

అబుదాబీ నైట్ రైడర్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు స్పోర్ట్స్ ప్లాట్ ఫామ్ ఖిలాడిక్స్ డాట్‌కామ్ వెల్లడించింది. దీనిలో భాగంగా యూఏఈ లో జరుగుతున్న డీపీడబ్ల్యు ఐఎల్‌టీ 20 పోటీలకు ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించనున్నట్లు పేర్కొంది. అదేవిధంగా ఆరైడర్లబృందం సభ్యులకు తమ బ్రాండింగ్‌తో జెర్సీ లను రూపొందించనున్నట్లు తెలిపింది.


శనైశ్వరుడిని దర్శించుకుంటున్న టిపిసిసి సభ్యులు వై నరోత్తం

## శనైశ్వరుడిని దర్శించుకున్న టిపిసిసి సభ్యులు
### -ఆలయంలో నరోత్తం ప్రత్యేక పూజలు

**ఝరాసంగం, జనవరి 21, ప్రభాతవార్త:** శనివారం అమావాస్యను పురష్కరించుకుని మండలంలోని ఏడాకులపల్లిలో కొలువున్న శనైశ్వరుడిని టిపిసిసి సభ్యులు వై నరోత్తం శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న నరోత్తంను ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా నరోత్తం శనైశ్వరుడికి తైలాభిషేకం చేసి దర్శించుకున్నారు. కార్యక్రమంలో మండల పరషత్ ఉపాధ్యక్షులు మల్లన్నపాటిల్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు మారుతిరావుపాటిల్, మాజీ ఎంపిటిసి సభ్యులు పి నాగిశెటిప్ప, పి శివకుమార్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, సంగారెడ్డి, నాగరాజు, శ్రీకాంత్, రాజు, శెట్టి, చెంగల్ జైపాల్, జి విఠల్, ఆలయ కమిటి చైర్మన్, సభ్యులు రఘునందన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీహరిరెడ్డి, శుక్లవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**నాగల్‌గిద్ద, జనవరి 21, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో శనివారం నిర్వహించిన మన ఊరు మన డాక్టర్ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ సౌజన్యంతో డాక్టర్ గిరిజ శెట్కార్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకువచ్చి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణి చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెసన నాయకులు సాగర్ శెట్కార్, పిసిసి సభ్యులు శంకరయ్య స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్, నాయకులు సంజీవ్‌పాటిల్, ఖేలేద్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## నర్సాపూర్ నుండి ఏడుపాయలకు పత్యేక బస్సులు

**నర్సాపూర్, జనవరి 21.ప్రభాతవార్త:** మాఘమాస అమవాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ ఆర్టీసి బస్ డిపో అధ్వర్యంలో నర్సాపూర్ బస్టాండ్ నుండి ఏడుఏడుపాయల క్షేత్రానికి 8 ప్రత్యేక బస్‌లను ఏర్పాటు చేసినట్లు నర్సాపూర్ బస్ డిపో మేనేజర్ నరెందర్ తెలిపారు., ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మాఘమాస అమవాస్య సందర్బంగా ఏడుపాయలకు వెళ్ళె భక్తుల సౌకర్యం కోసం 8 ప్రత్యేక బస్‌లను వేశామని తెలిపారు. ఈ బస్‌లను ఏర్పాటు చేయడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగడం లేదని అన్నారు.ఈ మేరకు భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసి బస్‌లలోనే ప్రయాణించాలని డిపో మేనేజర్ నరెందర్ సూచించారు. ఈసమయంలో నర్సాపూర్ ఆర్టీసి డిపో మేనేజర్ నరెందర్ తో పాటు నర్సాపూర్ కంట్రోలర్ అంబర్‌సింగ్ తదితలున్నారు.

## బస్టాండ్ హనుమాన్ ఆలయంలో అన్నదానం

**నర్సాపూర్, జనవరి 21.ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ హనుమాన్ ఆలయంలో మాఘమాస అమవాస్య శనివారం ను పురస్కరించకొని శ్రీ ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకుఎ అన్నదాతలు గోపరపు సులోచన సత్తయ్య ల కుటుంభ సభ్యుల అధ్వర్యంలో శ్రీప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు ఆలయ పూజారి హరిప్రసాద్ శర్మ అధ్వర్యంలోముందుగా నవగ్రహ పూజ, వినాయక పూజ,శ్రీ ప్రసన్నాంజనేయస్వామికి చందన లేపనం,సింధూర పూజ, శివ పూజ లతో పాటు భజన కార్యక్రమాలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేసిన తర్వాత అన్నదానం కార్యక్రమం నిర్వహించగా భక్తులు ప్రజలు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్మమంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన రజక సంఘం

**జగదేవ్‌పూర్, జనవరి 21 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండల పరిధిలోని మునిగడప గ్రామానికి చెందిన వడ్లకొండ బాలేశం(25) శుక్రవారం మధ్యాహ్నం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జగదేవ్‌పూర్ మండల రజక సంఘం నేతలు శుక్రవారం రాత్రి మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ వడ్లకొండ బాలేశం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎదిగిన కొడుకును కోల్పోవడంతో అనారోగ్యంతో మంచానపడిన తండ్రి వెంకటయ్య, తల్లి బాలమణిలు దిక్కులేనివారయ్యారని అన్నారు. ప్రభుత్వం మానవతా హృదయంతో స్పందించి అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం ఉపాధ్యక్షుడు జూపల్లి రాజశేఖర్, రాచకొండ యాదగిరి, ఎడపల్లి వెంకటయ్య, వడ్లకొండ శ్రీనివాస్, కోశాధికారి రాచకొండ బాల్‌నర్సయ్య, సంయుక్త కార్యదర్శి అక్కరాజ్ కనకయ్య, అక్కరాజ్ రాజయ్య, వడ్లకొండ రవి, రాసం కరుణాకర్, అలిరాజపేట రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు, రాచమల్ల పాండు, నాయకుడు జూపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్ స్టూడెంట్ చాంపియన్‌షిప్ విజేతల ప్రకటన

అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్ తమ లీడ్ చాంఫియన్షిప్ విజేతలను వెల్లడించింది. లీడ్ పవర్డ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన జాతీ స్థాయి వేదిక ఇది. లీడ్ చాంఫియన్షిప్‌ను భారతదేశ వ్యాప్తంగా 3000కు లీడ్ భాగస్వామ్య స్కూల్స్‌ని 1.2 మిలియన్ల 9వ తరగతిలోపు ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ కోఫౌండర్ మరియు సీఈఓ సుమీత్ మెహతా మాట్లాడుతూ లీడ్ చాంఫియన్షిప్ విజేతలకు హృదయపూర్వకంగా అభినం దనలు తెలుపుతున్నాను.